విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 13 ఆగస్టు 2025 8 పేజీలు

రారండోయ్..
ఎర్రజెండా వందేళ్ల పండుగకు..

- 23న ఒంగోలులో సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు
- ఊరూరా ప్రజా నాట్యమండలి బస్సు యాత్ర
- విప్లవ గేయాలు, కోలాటంతో ఆకట్టుకున్న రామకృష్ణ బృందం
- బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ హాజరు

విశాలాంధ్ర – సంతమాగులూరు : పోరాటాలే శ్వాసగా, ఉద్యమాలే ఊపిరిగా పేదల పక్షాన నిలబడి, వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సీపీఐ అని బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు పురస్కరించుకొని రాష్ట్ర ప్రజానాట్యమండలి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తలపెట్టిన బస్సు యాత్ర మంగళవారం సంతమాగులూరు మండలానికి చేరుకుంది. సీపీఐ మండల సమితి నాయకులు, కార్యకర్తలతో కలిసి పుట్టావారిపాలెం, ఏల్చూరు, కొమ్మాలపాడు గ్రామాల్లో నాట్యమండలి సహాయ కార్యదర్శి ఎస్.గురవప్పా, కళాకారుల బృందం సభ్యులు డప్పు శీను, అనంతలక్ష్మి, భాను, బద్రితో కలిసి కళాజాత ఏర్పాటు చేశారు. విప్లవ గేయాలు, కోలాటం ప్రదర్శనలతో ప్రజలను చైతన్య పరిచారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 23న ఒంగోలు నగరం వేదికగా భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలను అట్టహాసంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఆగస్టు 5 నుంచి 16వ తేదీ వరకు - మిగతా 2 లో

'ఒడా' ఛైర్మన్‌గా రియాజ్

విశాలాంధ్ర –ఒంగోలు : ఒంగోలు డెవలప్మెంట్ ఆథారిటీ (ఒడా) ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ నియమితులయ్యారు. గతంలో రియాజ్‌ను లైవ్ స్టాక్ డెవలప్మెంట్ సొసైటీ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, బాధ్యతలను అప్పగించలేదు. అయితే గత కొంతకాలంగా రియాజ్ ఎటువంటి బాధ్యతలను చేపట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన నామినేటెడ్ పదవులలో రియాజ్‌కు తిరిగి స్థానం దక్కింది. ఒంగోల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

బాలిక కిడ్నాప్

గంటలో ఛేదించిన పోలీసులు

2లో

ఉపాధిహామీ పనుల లక్ష్యాలను పూర్తిచేయాలి

కలెక్టర్ జి.వెంకట మురళి

రైతుల సంక్షేమమే
కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
- ఘనంగా 'అన్నదాత సుఖీభవ' రైతు సంబర సభ

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరిలో మంగళవారం అన్నదాత సుఖీభవ రైతు సంబర సభను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. అమరావతి గ్రౌండ్స్ నుంచి 250 ట్రాక్టర్లతో ప్రారంభమైన భారీ ర్యాలీ చర్చి సెంటర్ మీదుగా ఒంగోలు బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించి చెక్‌పోస్ట్ నుంచి ఎయంసీకి ర్యాలీగా చేరుకున్నారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతుల ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు - మిగతా 2 లో

విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న
జీవోలను రద్దు చేయాలి

- విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయి కుమార్

విశాలాంధ్ర-దర్శి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దర్శి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ పతకావిష్కరణ శ్రీ పొట్టి శ్రీరాములు విద్యా సంస్థల డైరెక్టర్ నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం సాయికుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. ఆగస్టు 12 1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను - మిగతా 2 లో

15 నాటికి బంగారు కుటుంబాల
దత్తత ప్రక్రియ పూర్తి చేయాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ఆగస్టు 15 నాటికి జిల్లాలో బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, డిఎల్డిఓలు, డిఎల్పిఓలు, ఈఓఆర్డీలు, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి 4 కార్యక్రమం పురోగతి, హౌసింగ్ పురోగతి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, ఉపాధి హామీ పథకం పనుల - మిగతా 2 లో

దత్తత ప్రక్రియ పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పురోగతి తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి జిల్లాలో గుర్తించబడిన బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలని అందుకనుగుణంగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గృహ నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి కనిపించాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పెండింగ్‌లో వున్న అంశాలను వేగంగా పూర్తి చేయాలని, అలాగే పిల్లల ఆధార సీడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్షిస్తూ, లేబర్ మొబిలైజేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ సారించడంతో పాటు కూలీలకు రోజువారి సగటు వేతనం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

జీవోలను రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ది కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు.దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి చరిత్రను చెరిపివేసి దేశం కోసం బ్రిటిష్ వారికి తొత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని తప్పుపట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకంలో చాలా శరతులు పెట్టి చాలామంది విద్యార్థులకు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. యువగళం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వ అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాధిక్ బాబు, శివకుమార్, క్రాంతి, సిద్దు, సిద్దు ఏఐఎస్ఎఫ్ దర్శి కార్యదర్శి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా వందేళ్ల పండుగకు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రజానాట్యమండలి వారి బృందం బస్సు జాత తలపెట్టినట్లు పేర్కొన్నారు. ఊరూరా తిరుగుతూ స్థానిక సీపీఐ శ్రేణులతో కలిసి తమ ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ వారికి స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా 23వ తేదీన వెయ్యి మంది కళాకారుల బృందంతో వంద డప్పులు, వంద కళారూపాలతో నెల్లూరు బస్టాండు నుంచి ఒంగోలు ఊరచెరువు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మహాప్రదర్శన నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ వేదికపై గోరటి వెంకన్న,వందేమాతరం శ్రీనివాసరావు, భరద్వాజ్, జయరాజ్ తదితరులు తమ విప్లవ గీతాలతో ఆహూతులను ఉర్రూతలూగించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ సీపీఐ శత వసంతాల మైలురాయి చేరుకోవడం ఒక ఎత్తు అయితే, రాష్ట్ర మహాసభలను తొలిసారిగా ఒంగోలులో ఏర్పాటు చేయడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకలకు ప్రజలు, ఎర్రసైన్యం కుటుంబ సమేతంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, మహిళా నేత మేకల వెంకాయమ్మ, సీపీఐ సంతమాగులూరు మండల సమితి కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, సహాయ కార్యదర్శి మేకల రమణయ్య, నాయకులు చీదర్ల కొండయ్య,గోదాల వీరయ్య, మాదాల యల్లమందయ్య, కాలేషాగారి వలి,షేక్ నాగూర్ వలి పాల్గొన్నారు.

బాలిక కిడ్నాప్

గంటలో ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర - గిద్దలూరు : కిడ్నాప్ అయినా కొద్ది సమయంలోనే బాలికను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుమలవీడులో జరిగింది. రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు కథనం మేరకు అనుముల వీడు గ్రామానికి చెందిన పాపయ్య, రాజేశ్వర్ల కుమార్తె అంజలి అనే పాపను పాఠశాలలో చదువుకుంటున్న సమయంలో తండ్రి పిలుస్తున్నాడని గుర్తుతెలియని వ్యక్తి నమ్మబలికి కారులోకి ఎక్కించాడు. అసెంబ్లీలో సంఘటన చూసిన పలువురు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాలికను కిడ్నాప్ చేసేందుకు మరో ఇద్దరు కూడా ఉన్నట్లు బాలిక చెప్పిన వివరాలను బట్టి తెలిసింది. బాలికను కిడ్నాప్ చేసినట్లు తల్లిదండ్రులు రాచర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక అపహరణకు గురైనట్లు పోలీసులకు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో అప్రమత్తమైన పోలీసులు సమాచారాన్ని జిల్లా ఎస్పీ డిఎస్పిలకు సమాచారం అందించారు. వెంటనే గిద్దలూరు సిఐ రామకోటయ్య ఆధ్వర్యంలో వెతుకులాటకు ప్రారంభించగా అనుములవీడు నుండి తాటిచెర్ల మోటు మీదుగా అమరావతి హైవే మీదుగా బేస్తవారిపేట వైపు వెళ్ళినట్లు గుర్తించారు. ప్రకాశం ఎస్పీ ఏఆర్ దామోదర్ ఇతర జిల్లా అధికారులు జిల్లా పోలీసులతో మాట్లాడి రహదారులలో వాహనాల తనిఖీని నిర్వహించారు. కారులో బాలికను కిడ్నాప్ చేసిన కిడ్నాపర్లు తనిఖీలను గమనించిన భయపడి పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు బస్టాండులో బాలికను విడిచిపెట్టి పరారైనట్లు రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు తెలిపారు. కిడ్నాప్ అయినా బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. అపహరణకు గురైన కొద్ది సమయంలోనే కేసును ఛేదించడం పట్ల ఎస్పీ దామోదర గిద్దలూరు సిఐ రామకోటయ్యను డీఎస్పీ నాగరాజును రాచర్ల ఎస్ఐ పి కోటేశ్వరావు లను అభినందించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కోటేశ్వరరావు పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనుల లక్ష్యాలను పూర్తిచేయాలి

కలెక్టర్ జి.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.వెంకట మురళి అధికారులకు సూచనలు చేశారు. మంగళవారం, స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏపీఎన్ఆర్ఈజిఎస్ పనుల కింద మండలాలలో మిగిలి ఉన్న 46 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. పనులకు సంబంధించి లేబర్ బడ్జెట్ వినియోగంపై వారికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయకపోవడం గల కారణాలపై ఆయన ఎంపీడీవోలను ఆరా తీశారు.ఎంపీడీవోలకు ఇచ్చిన లక్ష్యాలను 100శాతం పూర్తి చేయాలన్నారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయుటలో ముందు వరుసలో ఉన్నటువంటి ఎంపీడీవోలకు ఆగస్టు 15వ తేదీన ప్రశంస పత్రాలు అందజేయుటకు వారి పేర్లను ప్రతిపాదించాలని పిడి డ్వామాకు తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులకు సంబంధించి జాబ్ కార్డుల జారీపై ఆయన ఆరా తీశారు.మండలాల్లో దిగువ స్థాయి కుటుంబాలను గుర్తించి వారికి జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు.జాబ్ కార్డు లేకపోవడం వలన వారు పొందవలసిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారన్నారు.పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్‌పై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలాల వారీగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ విషయమై ఆయన గణాంకాలను పరిశీలించారు.బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు.ప్రతి మండలంలో,మున్సిపాలిటీలో మార్గదర్శకులను గుర్తించి వారికి బంగారు కుటుంబాలను మ్యాపింగ్ చేయాలని ఆయన తెలిపారు.నీడ్ బేస్డ్ సర్వేను వెంటనే పూర్తి చేయాలన్నారు.నీడ్ బేస్డ్ సర్వేను పూర్తి చేయని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు.సర్వేను ప్రతి మండలంలో 100 శాతం పూర్తి చేయాలన్నారు.జిల్లాలో డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిడి డ్రామా విజయలక్ష్మి, డిపిఓ ప్రభాకర్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ,పంచాయతీరాజ్ ఈఈ వేణుగోపాల్ రెడ్డి,బాపట్ల డిఎల్డిఓ విజయలక్ష్మి,చీరాల డిఎల్డిఓ పద్మావతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పీఎం మాధవి,అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో మరో ముందడుగుగా 'పల్లెనిద్ర'

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రకాశం జిల్లా పోలీసులు "పల్లెనిద్ర" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ తెలిపారు. ప్రజాసేవలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తోందని జిల్లా ఎస్పీ అన్నారు. పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి బస చేసి, ప్రజలతో మమేకమవుతున్నారు. పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మార్చి నుండి జూలై వరకు జిల్లావ్యాప్తంగా గ్రామాలలో 650 కు పైగా కార్యక్రమాలను నిర్వహించినట్లు, ఇందులో డీఎస్పీలు, సి.ఐలు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారని ఆయన వెల్లడించారు. ప్రజలు శాంతియుత జీవనం గడపడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు. పల్లెనిద్రలో భాగంగా పోలీసు అధికారులు ప్రజల సమస్యలను నేరుగా వింటున్నారు. ఒక సమస్య తీవ్రంగా మారకముందే, ప్రారంభ దశలోనే దాని పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. గ్రామస్తులందరూ ఐక్యంగా ఉండి, రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పల్లెనిద్ర ద్వారా పోలీసుల సేవలు ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏ.పి.కె ఫైల్స్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాల గురించి ప్రజలకు వివరించారు.

కూటమి ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

సాగుతోందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు అన్నదాత సుఖీభవ పథకం కింద జమ అయ్యాయని తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలోనే 49,981 మంది రైతులకు రూ.83.96 కోట్లు మంజూరు అయ్యాయని అందులో మొదటి విడతగా రూ.28.38 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులకు సబ్సిడీపై డ్రోన్లు, యంత్రాలు, అలాగే రైతులకు అవసరమైన పరికరాలు అందించి ప్రభుత్వం అండగా నిలుస్తోంది అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన మంచి పనికి రైతులు ఇంత భారీ సంఖ్యలో వచ్చి అభినందించడం గర్వకారణం అన్నారు. కార్యకర్తల సమైక్య కృషి వలనే మేము అధికారంలోకి వచ్చామన్నారు. యువగళం సారధి నారా లోకేష్ వేసిన మార్గంలో మనం ముందుకు సాగి ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. రాబోయే రోజుల్లో కనిగిరిలో టీడీపీ జెండా ఎగరాలంటే ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను అని రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

- లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు
- పలు సచివాలయాల్లో ఖాళీ కుర్చీలు దర్శనం
- తనిఖీలు నిర్వహించని అధికారులు

విశాలాంధ్ర-పొన్నలూరు : ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. సిబ్బంది సకాలంలో రాకపోవటంతో. వచ్చిన కుర్చీలలో లేకపోవడంతో ప్రజలకు సక్రమంగా సేవలు అందించడం లేదు. మండలంలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ, సమయపాలన పాటించకుండా వారికి తీరిక సమయంలో వచ్చి ముఖం చూపించి వెళ్ళిపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కోటపాడు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి సచివాలయానికి తాళాలు వేసి వెళ్లారని గ్రామ ప్రజలు తెలిపారు. నిబంధనల ప్రకారం సచివాలయ సిబ్బంది ఉదయం 10గంటలకు విధులకు హాజరుకావాల్సి ఉంది. అయితే వారు ఉదయం 11 గంటలైనా విధులకు రారు. ఒకవేళ వచ్చిన తిరిగి మళ్లీ రెండు గంటల లోపు తిరిగి ముఖం పడుతున్నారు. నిబంధనల ప్రకారం సిబ్బంది ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 వరకు ఉండాలి కానీ దీనికి విభిన్నంగా జరుగుతుందని ప్రజలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చివర గ్రామాలను అధికారులు పట్టించు కోకపోవటంతో సచివాలయ సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తున్నారు తెలియటం లేదు. దీని గురించి ఎంపీడీవో సుజాత ను వివరణ అడగగా కోటపాడు వచ్చి సచివాలయాన్ని సందర్శించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కోటపాడు సర్పంచ్ ఏ.కొండారెడ్డి మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ఉదయం 11 గంటలకు వచ్చి మధ్యాహ్నం 1 గంట సమయానికి వెళు తున్నారని అనంతరం స్లీపర్ సాయంత్రం 5 గంటలకు సచివాలయాలకు తాళాలు వేస్తుందని, ఇకనైనా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి టైం కు రావాలని ఆయన తెలిపారు.

కనిగిరికి తరలిన రైతన్నలు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన అన్నదాత సుఖీభవ సంబర సభకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలం నుండి ఎన్డీఏ కూటమి రైతన్నలు ట్రాక్టర్లతో తరలి వెళ్లారు. కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, డైరెక్టర్ ఎలమందల రహీముల్లా, వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమిల్లి ప్రభాకర్ చౌదరి,మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, టీడీపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, యారవ ప్రసాద్ రెడ్డి, కొండిశెట్టి వెంకటరమణయ్య , టీవీ కే సుబ్బారావు, పాలపర్తి రమణయ్య పాల్గొన్నారు.

అలుగు పారుతున్న 'రామన్న'

విశాలాంధ్ర - గిద్దలూరు : నల్లమల కొండల్లో కురిసిన భారీ వర్షానికి రామన్న కత్తువ నిండి పొర్లి పారుతుంది. ఆది, సోమవారాల్లో నల్లమల పరిసరాల ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది. దీంతో నెమలి గుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న గుండ్లకమ్మ ఉధృతంగా ప్రవహించడంతో రామన్న కత్తువ నుండి అలుగుపారె పరిస్థితికి వచ్చింది. రామన్న కత్తువ నిండితే పరిసర ప్రాంతాలైన ఆకవీడు, ఆరవిటి కోట చినగానిపల్లె, చోళ్లవీడు, జేపీ చెరువు గ్రామంలో భూగర్భ జలాలు పుష్కలస్థాయిలో అందడంతో మంచి పంటలు పండించుకునేందుకు అవకాశం ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలుగు దొర్లడంతో నీరు కంభం చెరువుకు పరుగులు పెడుతుంది. ఈ నాలుగు ఐదు పంచాయతీల్లో భూగర్భ జలాలకు ఇబ్బంది ఉండదని రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

పంటల బీమా పథకానికి 14వ తేదీ ఆఖరు

విశాలాంధ్ర-పెద్దారవీడు : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసే రైతులందరు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో నిర్ణీత ప్రీమియం చెల్లించి సభ్యులుగా చేరాలని, చివరి తేదీ ఆగస్టు నెల 14 అని ఇంకా రెండు రోజులు మాత్రమే మిగిలి ఉందని సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ పేర్కొన్నారు. మద్దలకట్ట రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పంటల బీమా పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఇరు గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు విశ్వనాథ్,ఏఈఓ సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

15న 'భారత రాజ్యాంగం - కనీస అవగాహన'పై సదస్సు

- వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం
- రాజ్యాంగంపై అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం
- ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు

విశాలాంధ్ర -ఒంగోలు : భారత రాజ్యాంగం, కనీస అవగాహనపై ఈనెల 15వ తేదీన ఒంగోలులోని ఆచార్య రంగా భవన్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు, అనంతరం భారత రాజ్యాంగం, కనీస అవగాహనపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. ఒంగోలులోని ఆచార్య రంగా భవన్లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తప్పనిసరిగా భారత రాజ్యాంగంపై కనీసం అవగాహన కలిగి ఉండాలని భారత రాజ్యాంగ సభ నిర్వాహకులు చెప్తున్నారన్నారు. గత 75 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం గానీ, రాజకీయ పార్టీలు గానీ పౌరులకు భారత రాజ్యాంగంపై కనీస అవగాహన కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ప్రతి ఒక్కరిలో భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఏడాది మార్చి నెల నుండి శతాధిక ఉన్నత పాఠశాలలు, 16కు పైగా జూనియర్ కళాశాలలో, మూడు డిగ్రీ కళాశాలలు సందర్శించి విద్యార్థులను భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై వక్తృత్వ పోటీలకు సమాయత్తం చేయటం జరిగింది అన్నారు. జూలై 20 తేది నుండి 26వ తేదీ వరకు విద్యార్థినీ, విద్యార్థులకు సీనియర్, జూనియర్ విభాగాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీన నిర్వహించే బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, జాతీయ సమాచార హక్కుల కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే భారత రాజ్యాంగం కనీస అవగాహన పై సదస్సుకు విశిష్ట అతిథులుగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఓ పి టి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, ప్రగతిశీల ప్రజాస్వామ్యం మేధావుల వేదిక నాయకులు, సీనియర్ అడ్వకేట్ పంగులూరి గోవిందయ్య, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఓపిటిఆర్ చావలి సుధాకర్ రావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, గద్దం మురహరి రావు, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, రిజిస్టర్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బహుజన ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఎంఎ సలార్, నక్క అయ్యన్న, చల్లా సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'దారపనేని'

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలం లోని తూర్పు కోడిగుడ్లపాడు పరిధిలోని పోతవరం గ్రామంలో వెలసి ఉన్న నాగర్పమ్మ దేవస్థానంలో చెనికల వెంకటయ్య, పెదవెంగమ్మ దంపతులు, కుమారులు చలపతి దంపతులు, కిరణ్ దంపతులు, రవి దంపతులు, శ్రీనివాసులు నాగర్పమ్మ కొలుపులను ఘనంగా నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చినమాల కొండయ్య, మాధవ, మానం మల్లికార్జునరావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, రాములు, లక్ష్మణ్, చెనికల రమణాచార్యులు, దారపనేని నరసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు. కొలువులకు విచ్చేసిన భక్తులకు చెనికల వెంకటయ్య కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

అన్ని పంటలకు ఈ నమోదు

విశాలాంధ్ర - గిద్దలూరు : ఖరీఫ్ సీజన్లో అన్ని పంటలకు ఈ నమోదుతో పాటు బీమా చేసుకోవడం వల్ల అన్ని పరిస్థితులలో ప్రజలకు ఉంటుందని గిద్దలూరు వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం అమ్మవరం వెంగళ్రెడ్డిపల్లి వెళ్ళుపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్ రెడ్డిమాట్లాడుతూ ఖరీఫ్‌కి సంబంధించి ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుంది. కావున రైతులు అందరూ తప్పనిసరిగా ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు. గ్రామ సభ అనంతరం ఆముదం, పత్తి మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన గావించి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు మరియు వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు హనుమంత రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

కలిసి మెలిసి జీవించాలి

విశాలాంధ్ర - గిద్దలూరు : గ్రామాల్లో నివసించేవారు కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు సూచించారు. సోమవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పాలకవీడు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో చిన్నచిన్న వివాదాలు పెద్దవి కాకుండా ఉండేందుకు గ్రామ పెద్దలు సామాజిక వర్గాలకు అనుగుణంగా సర్దుకుపోయి ఒకరు ఒకరు కలిసి మెలిసి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భూపని శ్రీనివాసులు, రఫీ, బాషా పాల్గొన్నారు.

10వ తరగతి మార్కుల లిస్టు పోయినది

పెద్ద దోర్నాల కంచర్ల వెంకట భార్గవ్ సన్ ఆఫ్ కంచర్ల వెంకటేశ్వర్లు సంబంధించిన దోర్నాల బస్టాండ్‌లో సాధికార నటరాజ్ సెంటర్లో బస్సు ఎక్కుతుండగా తన ఒరిజినల్ టెన్త్ క్లాస్ మార్క్ లిస్ట్ సర్టిఫికెట్లు, పడిపోయినవి, కానీ అవి దొరకలేదు. ఎవరైనా దొరికినచో నా ఫోన్ నెంబర్ 9490442507 అను నెంబర్‌కు సంప్రదించగలరని విన్నపం.

పేద కుటుంబానికి వైసీపీ నేతల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని కరెంట్ ఆఫీస్ బీసీ కాలనీ మూడో లైన్‌కి చెందిన షేక్ సద్దాం పక్షవాతంతో నెల్లూరు హాస్పిటల్ నందు వైద్య చికిత్సలు తీసుకొని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ నేతలు సద్దాంను మంగళవారం పరామర్శించి నియోజకవర్గం వైయస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్ రూ.10,000, వైయస్సార్‌సీపీ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి రూ.5000, పామూరు మండల వైయస్సార్‌సీపీ మైనారిటీ కార్యదర్శి షేక్ నాగూర్ బాష రూ. 5000 మొత్తం కలిపి రూ.20,000 ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు షేక్ బారా షరీఫ్, మర్రి రాజు, షేక్ రసూల్, షేక్ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీను పట్టించుకోరా?

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే.అగ్రహారం నుంచి కోటపాడు పోయే మార్గంలో పైప్ లైన్ లీకేజ్ అయ్యి మంచినీరు వృధాగా పోతుంది. పైపులైన్ లీకును అరికట్టాలని సంబంధిత అధికారులకు స్థానికులు తెలిపినప్పటికీ వారు పెడ చెవుల పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. లీకేజీ నీరు పైపులైన్ దగ్గర గుంటగా ఏర్పడటం వల్ల ఆ నీరు అక్కడే నిలిచి మురుగు గా మారి వాటర్ సప్లై వదిలినప్పుడు ఆ నీరు మళ్లీ అదే పైపులైనుగుండా ఇండ్లల్లోకి చేరుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ఇకనైనా సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని లీకేజ్ కాకుండా ఉండేటట్టు చూడాలని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.

జగన్‌ను కలిసిన ఎంపీపీ

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని కేంద్ర కార్యాలయం నందు మంగళవారము సిఎస్పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వర్లు తో నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి అడిగితెలుసుకోవడం జరిగింది అలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన వారిలోజిల్లా ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షుడు మేకల బాలు యాదవ్ బోయమడుగుల సర్పంచ్ బొట్ల చిరంజీవి యాదవ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య మాజీ సర్పంచ్ పులిమి నారాయణ గారు, బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోలేరమ్మ తల్లి కొలుపులు

విశాలాంధ్ర -తాళ్లూరు: ఆరు దశాబ్దాల అనంతరం నాగంబొట్ల పాలెంలో ఈనెల 3 నుండి నిర్వహిస్తున్న పోలేరమ్మ కొలుపులు ముగిసాయి. గ్రామస్తులు మంగళవారం తమకు చెందిన బంధు మిత్రులను తమ నివాసాలకు పిలిచి విందు భోజనాలు ఏర్పాటు చేయటంతో గ్రామంలో కోలా హలం నెలకొన్నది. అధిక సంఖ్యలో బంధు మిత్రులు తరలి వచ్చారు.

చదువుతూ పోరాడు..పోరాడి సాధించు

- స్వాతంత్ర్య సమరంలో ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర
- కేవలం విద్యార్థి సంఘం మాత్రమే కాదు, దేశ భవిష్యత్ కోసం పోరాడే శక్తివంతమైన వేదిక
- విద్యార్థుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం
- కనిగిరిలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - కనిగిరి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి తాహీద్, మండల కార్యదర్శి ఇఫ్రాజ్, పట్టణ కార్యదర్శి గూడూరి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏఐఎస్ఎఫ్ తొలి సభ నిర్వహించి పునాది వేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన ఏఐఎస్ఎఫ్ యువతలో దేశభక్తి, త్యాగస్ఫూర్తి రగిలించిందని వారు గుర్తుచేశారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ కేవలం విద్యార్థి సంఘం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తు కోసం పోరాడే శక్తివంతమైన వేదిక స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు పేద, వెనుకబడిన విద్యార్థుల కోసం హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్‌షిప్‌లు, మౌలిక సదుపాయాలు సాధించడంలో ముందుండి పోరాడింది అన్నారు. విద్య వాణిజ్యకరణను వ్యతిరేకిస్తూ, ప్రభుత్వాలు విద్యకు ఎక్కువ నిధులు కేటాయించేలా నిరంతరం ఒత్తిడి తెచ్చింది అన్నారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి తాహీద్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ చదువుతూ పోరాడు పోరాడి సాధించు నినాదంతో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతోంది అని అన్నారు. పేద విద్యార్థులకు చదువే ఆయుధమని, అందుకే సమాన విద్యావకాశాల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇఫ్రాజ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టడం ఏఐఎస్ఎఫ్ ప్రధాన లక్ష్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడంలో ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ ముందుంటుంది అని అన్నారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర పోరాటంలో చూపిన త్యాగస్ఫూర్తిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. స్థానిక జూనియర్ కళాశాల వద్ద జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన వేడుకలు, చెప్పుల బజార్, గార్లపేట రోడ్డుల మీదుగా భారీ ర్యాలీగా కొనసాగాయి. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి విద్యార్థులకు, స్థానికులకు పంచిపెట్టారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఖాసిం పీరా, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు, మీరావలి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కో కన్వీనర్ జీవన్ బాబు, తరుణ్ పాల్గొన్నారు.

భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి

విశాలాంధ్ర-కురిచేడు : భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులను వాడినట్లయితే తక్కువ ఖర్చుతోటి అధిక దిగుబడులు పొందడంతోపాటు నేల సారవంతం కాపాడవచ్చునని దరిశి వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ తెలిపారు. స్థానిక మండలంలోని ఆవులు మంద మరియు కల్లూరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి సంపత్ కుమార్ అధ్యక్షతన మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామాలలో సాగుచేసిన మొక్కజొన్న స్వచ్ఛ మరియు వరిణాలను పరిశీలించి సూచనలు ఇచ్చారు. మొక్కజొన్న పంటలో అక్కడక్కడ జింకు లోపం గమనించడం జరిగింది. కత్తెర పురుగు ఆకులపై పత్రాన్ని గీకి తింటూ ఆకులపై రంధ్రాలను నిలువుగా చేస్తాయి గొంగళి పురుగు పెరిగే కొద్దీ ఆకులు చివర నుండి తింటూ ఆకులను కత్తిరించినట్లు చేస్తాయని తెలిపారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ మాట్లాడుతూ పంట వేసినటువంటి పత్తి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. బదులుగా ప్రత్యామ్నాయ పంట సాగు చేసుకోవాలని తెలిపారు. పంటల భీమా కట్టుకోవటానికి ఆగస్టు 14వ తేదీ చివరి తేదీగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం నాగభూషణం పాల్గొన్నారు.

సర్పంచుల జేబులకు చిల్లులు

- బిల్లులు రాక ఇబ్బందులు..
- అధికారుల దృష్టికి సమస్యలు
- ఉక్కిరిబిక్కిరి చేసిన కేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్

విశాలాంధ్ర - తర్లుపాడు : మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ ప్రజా సమస్యలను అధికారులపై సంధించి అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ప్రస్తుతం వర్షాలు కురిసి గ్రామాలలో పరిశుభ్రం అధ్వానంగా ఉందని, వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి డెంగ్యూ మలేరియా వంటి ప్రమాదకర విష జ్వరాలు ప్రబలుతాయని, రోజు మార్చి రోజు ప్రతి గ్రామంలో బ్లీచింగ్ చేయాలని సూచించారని సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం సర్పంచుల దగ్గర ఖజానా ఖాళీగా ఉందని, పంచాయతీ కోసం ఖర్చు చేసిన బిల్లులే రాక జేబులకు చిల్లులు పడి ప్రతి ఒక్క సర్పంచ్ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై నమ్మకం ఉంచి తమను గెలిపించిన ప్రజల సంక్షేమం కోసం తమ సొంత నిధులతో పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇస్తామని,తాము ఖర్చు చేసిన డబ్బులను ఎవరు బిల్లు చేసి తమకు ఇప్పిస్తారో హామీ ఇవ్వాలని సభలో కోరగా ఒక్క అధికారి కూడా సమాధానం ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలలో జరిగే అభివృద్ధి పనుల గురించి కానీ, ఇతర కార్యక్రమాల గురించి కానీ పంచాయతీ సెక్రెటరీలు, అధికారులు తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, ఇదేంటని ప్రశ్నిస్తే చెప్పినా ఒకటే చెప్పకపోయినా ఒకటే పనులు జరిగిపోతుంటాయి అంతే అని అధికారులు సమాధానం ఇస్తున్నట్లు తాడివారిపల్లి సర్పంచ్ జాన్ రత్నం సభ దృష్టికి తీసుకువచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. పశువులను మేపుకునే రైతులకు పశుదానా కొరకు, పశుపోషణ కొరకు బ్యాంకులు 3 లక్షల వరకు రుణాలు అందిస్తాయని పశు వైద్యాధికారి విష్ణువర్ధన్ రెడ్డి సభ దృష్టికి తీసుకురాగా జగన్నాథపురం సర్పంచ్ గంటా వెంకట రెడ్డి స్పందిస్తూ మాటలు చెబుతున్నారు కానీ బ్యాంకులకు వెళితే ఒక్కరికి కూడా రుణం మంజూరు చేయడం లేదని, తమ పంచాయితీలో ఎంతమందికి రుణాలు ఇచ్చారో తెలియపరచాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వ్యక్తిగత భద్రత,ఆర్థిక భద్రత కొరకు ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ సంపత్ అన్నారు.మంగళవారం కుంచల వారి పాలెం గ్రామంలో గ్రామస్తులతో ఆర్థిక కేంద్రీకృతం అనే అంశంపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా కలిగి ఉండాల న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదు ఖాతాలలో జమవుతున్న నేపథ్యంలో వారికి ఎంతగానో ఉపయోగంగా ఉంటాయన్నారు. అంతేకాకుండా అన్ని ఖాతాలకు ఆధార్ కార్డును, పాన్ కార్డును జత చేసుకోవాలన్నారు. పిఎంజెబివై, పిఎం ఎస్బివై పథకాల యొక్క ఆవశ్యకతను వివరించారు. ప్రతి ఒక్కరు వారి వారి ఖాతాలలో రూ.436 ఉంచుకున్నట్లయితే ఏదేని ప్రమాదవశాత్తు కానీ, సహజంగా గాని మృత్యువాత పడినట్లు అయితే రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ లభిస్తుందన్నారు. జెబివై పథకానికి ఖాతాలలో రూ.20 జమ చేసినట్లయితే రూ.రెండు లక్షల ప్రమాద బీమా ఖాతాదారులకు లభ్యమవుతుందన్నారు. జన్ ధన్ యోజన పథకం ద్వారా జీరో బ్యాలెన్స్ ఖాతాలు తెరిచిన వారందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించి తమ ఖాతాలను వాడుకలోకి తెచ్చుకోవాలన్నారు.ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర రుణాలు తీసు కొని అధిక వడ్డీ చెల్లించే కంటే తక్కువ వడ్డీకి బ్యాంకులో రుణాలు పొందాలన్నారు. ప్రజల సొమ్ము బ్యాంకులో భద్రపరచుకోవడం ద్వారా పాత్రతో పొందవచ్చు తద్వారా దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించిన వారు అవుతారన్నారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ బంగారు రాజు,ఇంచార్జి సంతానం,ఫిక్స్ డిపాజిట్ ఇన్చార్జి ఫణి కుమార్,ఎల్‌డిఎం శివకృష్ణ పంచా యతీ కార్యదర్శి గౌస్ రబ్బాని, ఆరుంబాక బ్రాంచ్ మేనేజర్ సుజీవరాణి, క్రెడిట్ మేనేజర్ మాధవి, అడ్మిన్ మేనేజర్ నర్మదా,జిల్లా మాజీ ఆప్కో డైరెక్టర్ దివిరాంబాబు తదితురులు పాల్గొన్నారు.

నెట్ మెష్ కడితే దోమల నిర్మూలన సాధ్యం

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని ప్రతి ఇంటి యజమాని తమ యొక్క ఇంటి లెట్రిన్ పైపులకు నైలాన్ నెట్ (మెష్) ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా దోమల ఉత్పత్తిని తగ్గించవచ్చునని మునిసిపల్ కమీషనర్ కె.సాంబశివరావు పురప్రజలకు తెలియచేశారు. మంగళ వారం మునిసిపల్ పరిధిలో ఉన్న ఇళ్ల లెట్రిన్ గొట్టాలకు మునిసిపల్ ప్రజరోగ్య సిబ్బంది నైలాన్ నెట్స్ కట్టే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లెట్రిన్ పైపులకు నైలాన్ నెట్ (మెష్) కట్టటం వలన దోమలు లెట్రిన్‌లోనికి వెళ్లి గుడ్లు పెట్టే అవకాశం లేదని,అదే విధంగా లెట్రిన్ లోపల ఉన్న దోమలు బయటకు రాకుండా చనిపోతాయని అందువలన ప్రతి ఇంటికి ఉన్న లెట్రిన్ గొట్టాలకు ఇలాంటి మెష్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శాని టేషన్ సెక్రటరీలు యం.సురేంద్ర కుమార్, వి.పవన్ కుమార్, కె.మహేష్, బి.కళ్యాణి, జి.వందన ప్రియ దర్శిని, ఏ.జ్యోత్స్న, కె.నాగ జోతిలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : ఆర్థిక స్తోమత లేని నిరుపేదలను ఆదుకోవటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని టీడీపీ నేత అనగాని శివ ప్రసాద్ అన్నారు.మంగళవారం స్థానిక టీడీపీ కార్యాల యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన రూ.1.5 కోట్లు విలువ గల సీఎంఆ ర్ఎఫ్ చెక్కులను రోగులకు అందజేశారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో 157 మంది రోగులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనగాని శివప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నియో జకవర్గ అధ్యక్షుడు రాము,రేపల్లె పట్టణ టిడిపి అధ్యక్షుడు మేక రామకృష్ణ, టిడిపి నాయకులు పంతాన్ని మురళీధర్‌రావు, జీవి నాగేశ్వరావు, అజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, తాడిపత్రి మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

దుండగులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నెల్లూరు జిల్లా తెల్లగుంట గ్రామంలో ప్రేమించి పెళ్లి చేసుకున్నాడనే నెపంతో నరేష్ అనే యువకుడుపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. చీరాల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం తహశీల్దార్ గోపికృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ యువకుడితో పాటు దళిత పల్లెపై కూడా విచక్షణారహితంగా దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.దేశంలో దళితులపై, దళిత పల్లెలపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు జరుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్, ఇబ్రహీం, మున్నా, శ్రీనివాస్, విల్సన్, డేవిడ్ పాల్గొన్నారు.

దివ్యాంగురాలిపై దాడి అమానుషం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కారంచేడు గ్రామంలో ఉన్న చెవిటి,మూగ బాలిక అయిన దేవికపై ఒక కుటుంబం దాడి చేయడం అమానుషమని ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు,వికలాంగ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు.చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవికను పరామర్శించారు. దాడి ఘటనపై తీవ్రంగా స్పందించారు. బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. అందరూ కలిసి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. రాజు, డేవిడ్, కిరణ్, నాగరాజు, ఎంఆర్‌పిఎస్, వికలాంగ హక్కుల పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విస్తృతంగా విద్యుత్ అధికారులు తనిఖీలు

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాలలో మంగళవారం విద్యుత్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అధికారులు 34 టీములుగా ఏర్పడి 2,661 సర్వీసులను తనిఖీ చేశారు. 65 కేసులు నమోదు చేసి రూ.4,24, 600ల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ విభాగం ఎం.భాస్కరరావు, విజయ శ్రీనివాసరావు, బి.హరి ప్రసాద్, పర్చూరు వేటపాలెం డీఈఈలు పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని విద్యుత్ అధికారులు తెలియజేశారు.

గ్రంథాలయ పితామహుడు రంగనాథన్‌కు నివాళులు

విశాలాంధ్ర- సంతమాగులూరు : విజ్ఞానాన్ని ఒకే చోట కేంద్రీకృతం చేసేందుకు ఎస్ఆర్ రంగ నాథన్ గ్రంథాల యాలను నెలకొల్పారని గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం సంతమాగులూరు శాఖ లైబ్రరీలో రంగనాథన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు.తొలుత విద్యార్థులతో కలిసి ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. నేటి పోటీ ప్రపంచంలో సమకాలీన అంశాలపై పట్టు సాధిం చాల్సిన అవసరం యువత, విద్యార్థులపై ఉందన్నారు. అందుకు చక్కటి వేదికగా లైబ్రరీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నిజాంపట్నం పంచాయతీ కార్య దర్శి మోడి శ్రీనివాసరావు తెలిపారు.ఈ మేరకు మంగళవారం నిజాంపట్నంలోని బీసీ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకులాల్లో వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమల నివారణకు పారిశుధ్య కార్మికులచే ఆయిల్ బాల్స్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే ప్రజలు తమ ఇళ్ల ఆవరణలో మురుగు నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు.దోమలు వృద్ధి చెందకుండా ప్రజలం దరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని చెప్పారు. ఆయా గురుకులాల ప్రిన్సిపాల్స్, సచివాలయం సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

రైతులు అంతర్ పంటల వైపు మొగ్గు చూపాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు అంతర్ పంటల వైపు మొగ్గుచూపి యాజమాన్య పద్ధతిలో పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారిలు పర్చూరు ఏడిఏ జి.ప్రవీణ, ఎస్‌విపి కుమారి అన్నారు. మండలంలోని తనుబొద్దివారిపాలెం, మున్నంగివారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సహకారంతో, వారి సూచనలు, సలహాలతో, రైతులు పండించే ప్రత్తి, పెసర, మొక్కజొన్న, శనగ పంటలలో యాజమాన్య పద్ధతులపై పంట లను సాగు చేయాలని, పప్పు ధాన్యపు పంటలలో ఎరువుల యాజ మాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు గురించి వివరించారు. మొక్క జొన్నలోని ఎరువులు, నీటి యాజమాన్యం, చీడ పీడల నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం హారిక, విఏఏ సుదర్శన, గ్రామ సర్పంచ్ అన్నపూర్ణమ్మ, గ్రామ పెద్దలు శేషిరెడ్డి, దొడ్డా నాగ బాబు,రైతులు పాల్గొన్నారు.

చెరువు గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్యం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని చెరువు గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా సైడు కాలువలు డిప్యూటీ ఎంపీడీఓ రామకృష్ణ త్రవ్వించారు.సైడు కాలువలు పూడిపోయి మురుగు నీరు ప్రవహించే అవకాశం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నందున వెంటనే జేసీబీతో కాలువలు త్రవ్వించడమైనదని పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ తెలిపారు.

ఘనంగా బొనిగల అశోక్ కుమార్ 20వ వర్ధంతి

విశాలాంధ్ర-చీరాల : చీరాల మాజీ మున్సిపల్ చైర్మన్,ప్రముఖ క్రీడాకారులు బోనిగల అశోక్ కుమార్ 20వ వర్ధంతి సందర్భంగా వారి సోదరులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోనిగల జైసన్‌బాబు ఆధ్వర్యంలో సంగం థియేటర్ సెంటర్‌లో గల అశోక్ కుమార్ కాంస్య విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా పలువురు రాజకీయ ప్రముఖులు వారి విగ్రహానికి పూలమాలలు వేసి, చైర్మన్‌గా ఆయన చీరాలకు చేసిన సేవలను వారు కొనియాడి,ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హచ్ రమేష్, చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు రాజు వెంకటేశ్వర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు కోడూరి ప్రసాద్ రెడ్డి,జాన్ చిరంజీవి,గుర్రముచ్చు రాంబాబు,మున్నం శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ కుమార్ కుమార్తెలు, అల్లుళ్లు, కుటుంబ సభ్యులు, చీరాల వెజిటేబుల్ అండ్ ఫ్రూట్స్ మార్కెట్ వ్యాపారస్తులు,అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

వాహనాలకు పత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర-పిట్లవాని పాలెం : వాహనదారులకు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ కలిగి ఉండాలని చందోలు ఎస్సై వెంకట శివకుమార్ అన్నారు. మంగళవారం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డి పాలెం టోల్ ప్లాజా వద్ద ఆయన వాహనాలు తనిఖీ చేశారు.వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ట్రైని ఎస్సై రాజ్యలక్ష్మి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరిలో నిర్వహిస్తున్న అన్నదాత సుఖీభవ సభకు వెలిగండ్ల నుండి డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి సూచనలతో టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి సమాలోచనలతో కనిగిరి నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినిగా కాశయ్య సారథ్యంలో భారీగా ట్రాక్టర్లతో బయలు దేరారు. ఈ సభ మంగళవారం కనిగిరిలో శాసనసభ్యులు డాక్టరు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో 200 ట్రాక్టర్లతో పండుగ వాతావరణంలో భారీ ర్యాలీగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో 46.86 లక్షల మందికి రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ కనిగిరి నియోజకవర్గంలో 49,981 మంది రైతులకు 83.96 కోట్లు కాగా మొదటి విడతలో 28.38 కోట్లు జమ, రైతులకు సబ్సిడీపై డ్రోన్లు, యంత్రాలు, యంత్ర పరికరాలు ఇచ్చి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరి కృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, సింగిల్ విండో డైరెక్టర్లు యద్దనపూడి సాల్మన్ రాజ్, బొప్పరాజు లక్ష్మీనారాయణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, మండల టిడిపి అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, బొబ్బ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌదయ్య, వెన్న రమణారెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

263 మంది నిరుద్యోగులకు ఉపాధి

విశాలాంధ్ర - రేపల్లె : శారద ఐటిఐ కళాశాల రేపల్లెలో మంగళవారం జరిగిన మెగా జాబ్ మేళాలో 18 కంపెనీలు పాల్గొని జాబ్ మేళకు హాజరైన 365 మంది నిరుద్యోగులుకు గానూ 263 మందిని వివిధ కంపెనీలకు ఎన్నుకోవడం జరిగి ంది. దాదాపుగా రేపల్లె నియోజకవర్గం పరిధిలోనే కాకుండా చీరాల, బాపట్ల, మచిలీపట్నం, గుం టూరు తదితర ప్రాంతాల నుంచి కూడా అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరైయ్యారు.సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కొన్ని కంపెనీల వారు వెంటనే ఆఫర్ లెటర్ ఇవ్వడం జరిగింది.ఈ మెగా జాబ్ మేళాకు ఎలక్ట్రో సర్క్యూట్ సిస్టమ్స్ హైదరాబాద్,3 ఎస్సై ఎకో పవర్ ఎల్ఎల్పి కంపెనీ సూళ్లూరుపేట, రచన మిషన్స్ లిమిటెడ్ హైదరాబాద్,ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్,హెట్రో డ్రగ్స్ హైదరాబాద్,కోల్గేట్ పామోలివ్ కంపెనీ,శ్రీ సిటీ నెల్లూరు జిల్లా,జెయింట్ క్లౌడ్ టెక్నాలజీస్ హైదరాబాద్, ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్ చందోలు, డాక్టర్స్ సొల్యూషన్స్ చెరుకుపల్లె,టాటా ఎలక్ట్రానిక్స్ బెంగళూరు, ఎంఆర్ఎఫ్ చెన్నై,వసంత ఇండస్ట్రీస్ చిలకలూరిపేట,హిటాచి విజయవాడ, గోదావరి ఆంధ్ర కోఆపరేటివ్ రేపల్లె తదితరకంపెనీలకు సంబంధించిన హెచ్ఆర్‌లు పాల్గొని హాజరయ్యి అభ్యర్థులను ఎంపిక చేసుకుని ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేశారు.ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ బాపట్ల జిల్లా తరుపున హారిక, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరపున హరీష్,రేపల్లె శారద ఐటిఐ నుంచి ప్రిన్సిపాల్ బదుగు జ్యోత్స్న, ప్లేస్మెంట్ ఆఫీసర్ మండే ప్రసాద్,శారద కళాశాల కరస్పాండెంట్ బదుగు వెంకటనారాయణ,ముఖ్య అతిథులుగా రేపల్లె డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్ సుధాకర్,ఆంధ్రప్రదేశ్ బిసి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పరిశా వెంకటేశ్వరరావు,రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి భాస్కర రావు,రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ చెన్ను నాగమల్లేశ్వరరావు,రచన మెషీన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యలవర్తి హరిప్రసాద్,శారద ఐటిఐ అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల అవకతవకలపై విచారణ

విశాలాంధ్ర-సంతమాగులూరు : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడ్డారని అడవిపాలెం గ్రామానికి చెందిన కొందరు సెంట్రల్ పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.మంగళవారం చీరాల క్లస్టర్ కార్యాలయం నుంచి అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ కోటా నాయక్ గ్రామాన్ని సందర్శించారు.స్థానిక పంచాయతీ ఆఫీసులో ఏపీఓ బాలునాయక్,సర్పంచ్ దిండు హనుమంత రావు, కార్యదర్శి రమేష్ నాయక్,డీసీ ప్రెసిడెంట్ కామాను శ్రీనివాసరావు,వెల్లలచెరువు పీఏసీ ఎస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ ఏడుకొండలు, పెద్దలతో కలిసి గ్రామ సభ నిర్వ హించారు. ఈసందర్భంగా ఫిర్యాదుదారులు దిండు ప్రసన్నాంజనేయులు, పోకల రాము నుంచి కోటా నాయక్ అర్జీలు స్వీకరించారు.ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు.వారి ఆదేశాలు మేరకు బాధ్యుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే త్వరలోనే గ్రామంలో ప్రజావేదిక ఏర్పాటు చేసి, అందరి అభిప్రాయాలను,ఆడిట్ చేస్తామని తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత ఫిర్యాదుదారులకు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, వారి బంధువుల మధ్య వివాదం చెలరేగింది.గ్రామపెద్దలు జోక్యం చేసుకొని సర్దిచెప్పడంతో సద్దుమణిగింది.

డెంగీ బారిన పడితే వైద్యసాయం అందించాలి

విశాలాంధ్ర - బాపట్ల : దోమకాటు ఇతర అనారోగ్య సమస్యలతో డెంగ్యూ బారిన పడిన వారికి తక్షణమే వైద్య సహాయం అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య వైద్యాధికారులను కోరారు.మంగళవారం పట్టణంలో ఏరియా వైద్యశాలను సందర్శించి గంగయ్య ఆసుపత్రిలో పురుషుల వార్డులో జ్వరంతో డెంగ్యూ బారిన పడి చికిత్స పొందుతున్న బాపట్ల రైలు పేటకు చెందిన ఒకరు,కర్లపాలెం మండలానికి చెందిన మరొకరిని గంగయ్య పరామర్శించారు.అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థతో మాట్లాడారు.డెంగీ జ్వరం పీడితుల ప్రాంతాన్ని గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్యం నిర్వహించాలని కోరారు.నగరం మండలంలో డెంగ్యూ జ్వరాల పరిస్థితి ఈ ప్రాంతంలో రాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ వార్డు సచివాలయ సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది సమన్వయంతో జ్వరంతో డెంగ్యూ లక్షణాలు కనబడితే తక్షణమే ఆయా ప్రాంతాల్లో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రక్త పరీక్షలు స్థాయిలేనే ఎందుకోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు అని తెలిపారు.డెంగ్యూ జోరపీడితులను పరామర్శించిన వారిలో సిఐటియు నాయకులు కే.శరత్ ఉన్నారు.

కార్మిక నాయకుడు సత్యమూర్తి అస్తమయం

- అశ్రునయనయనాలతో నివాళులు

విశాలాంధ్ర - కొరిశపాడు : చీరాల ఐటిసిలో పనిచేస్తూ ఐటిసి కార్మిక సంఘం నాయకుడుగా సేవలందిస్తూ చీరాల సిఐటియు ఆఫీస్ బేరర్‌గా ఉంటూ మార్క్సిస్ట్ పార్టీ సభ్యుడిగా వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమంలో అంకితభావంతో పనిచేస్తున్న కామ్రేడ్ సత్యమూర్తి మరణం కార్మికోద్యమానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని కార్మిక నాయకులు తీవ్ర శోధనతో తెలిపారు.మేడికొండ సత్యమూర్తి కొరిశపాడు మండలం కుర్రవానిపాలెం గ్రామంలో జన్మించి సత్యమూర్తి ఆ గ్రామ శాఖ అభివృద్ధిని కొరిశపాడు మండల ప్రజాతంత్ర ఉద్యమ అభివృద్ధిని నిరంతరం కోరుకుంటూ ప్రధానమైన అన్ని కార్యక్రమాల్లో చీరాల నుండి వచ్చి ఉత్సాహంగా పాల్గొంటూ కార్యకర్త లకు ఉత్తేజాన్ని నింపడం తలచుకుంటే మనసు ద్రవిస్తుందన్నారు.కామ్రేడ్స్ అన్నా,పార్టీ నాయకులు అన్నా ఎనలేని ప్రేమాభిమానాలు కురిపించే కామ్రేడ్ సత్యమూర్తి ఈరోజు మనకు దూరం కావడం విషాదకరం అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కామ్రేడ్ సత్యమూర్తికి అరుణారుణ వందనాలు తెలియజేస్తున్నా మన్నారు.

పారిశుద్ధ్య తీరు పరిశీలన

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : మండల ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉపసంచాలకులు జీవీ శివలీల మండలంలోని ముత్తాయి పాలెం అడివి గ్రామపంచాయతీలలోని పారిశుద్ధ్య తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరు సచివాలయ సిబ్బందికి పారిశుధ్య నిర్వహణ ఇంటింటి సర్వే ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం ఇంటిముందు ఉన్న తొట్టిలలో నీరు నిల్వవుంచకుండా చూడడం ప్రతిరోజూ హరిత రాయబారులద్వారా ఇంట ింటికి చెత్త సేకరణ గ్రామాలలో ఎక్కడ వర్షపు నీరు మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడడం జ్వరాలు వచ్చినపుడు తీసుకోవల సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు.నిల్వ ఉంచకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని ఇరు పంచాయతీ కార్యదర్శులు కరీముల్లా, సారథిలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టరు వారి ఆదేశాల మేరకు పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగించాలని తెలిపారు. ప్రత్యేకఅధికారి వారితో మండల డిప్యూటీ ఎంపీడీఓ జి.రామకృష్ణ పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి,ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ మండలి బాపట్ల జిల్లా హెచ్ఐవిపై సమాచారాన్ని అందించేందుకు,ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఎన్ఎసిఓ నేతృత్వంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చీరాలలోని గవర్నమెంట్ మహిళా కళాశాలలో మహిళా మండలి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ వెంకట్రావు మాట్లాడుతూ హెచ్ ఐవిపై రూపొందించబడిన వివిధ రకాల స్లోగన్లను ప్రదర్శించారు. ఎనిమిది వారాలపాటు 8 రకాల అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వీహెచ్ఎస్ రమేష్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల అవగాహనతో ఉండాలని,హెచ్ఐవి బాధితుల పట్ల చిన్న చూపు, వివక్షతను విడనాడాలన్నారు. సరియైన మందులతో జీవిత కాలం పొడిగించవచ్చన్నారు. కార్యక్రమంలో బంగారం, యేసురాజు,వెంకటస్వామి, రమేష్, కె.వెంకటరావు, జ్యోతి, సంధ్య, సీయోను, విజయ్ బాబు, ధనమ్మ, శిరీష, మహిళా మండలి సిబ్బంది, కళాశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-చీరాల : మండలంలోని దేవాంగపురిలో గల శివాలయంలో బట్ట మోహన్రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.చీరాల వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు పోల్దాస్ రామకృష్ణ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో 60 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్ రావు మాట్లాడుతూ పోలు దాసు రామకృష్ణ సేవా తత్పరులని,పేద వారిని గుర్తించి వారిని ఆదుకో వడంలో వారికి వారే సాటి అని కొనియాడారు.వారు ఎన్నో గుప్త దానాలు చేసి మంచి మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. సభ్యులు గుత్తి పరంజ్యోతి, సత్రం రోహిణి కుమార్, సుబ్రహ్మణ్యం, పేదలు పాల్గొన్నారు.

నేడు సింగరాయకొండలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడించిన విషయం విదితమే. నిరుద్యోగులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని వెల్లడించారు.ఈ మెగా జాబ్ మేళాకు ఐటి, ఐటిఇ, ఎస్ బ్యాంకింగ్, ఫైనాన్స్ ఇన్సూరెన్స్ మెడికల్ ఫార్మసీ, రిటైల్ టెలి కాలింగ్ లాంటి కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యా అర్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ ఏదైనా డిగ్రీ, బీటెక్ లాంటి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆసక్తి గల నిరుద్యోగ యువతి, యువకులు ఈ జాబ్ మేళాకు హాజరై అర్హత గల ఉద్యోగాలు సంపాదించి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరవుతున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.

సీపీఐ రాష్ట్రమహాసభలు జయప్రదం చేయండి : డి శ్రీనివాస్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఈ నెల 23న ఒంగోలు నగరంలో జరుగు సీపీఐ 28 వ రాష్ట్ర మహాసభల భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. విలేకరుల సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర సభలకు సంబంధించి సన్నాహాలు ఇప్పటికే మొదలయ్యాయన్నారు. కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి రాజా, నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, కేవీవీ ప్రసాద్, ఏఐ కేయస్ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు పాల్గొననున్నట్లు తెలిపారు. సినీ దర్శకులు, సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, గోరేటి వెంకన్న, నల్లపూసలు దర్శకులు బాబ్జి పాల్గొననున్నట్లు తెలిపారు. వీరితో పాటు అనేక కళాకారులు, ప్రజా నాట్యమండలి సభ్యులు పాల్గొంటా రని తెలిపారు. 20 తేదీ నుంచి రాష్ట్ర మహాసభలు జరుగుతాయని 23 తేదీ జరుగు భారీ ర్యాలీ, భారీ బహిరంగ సభలో ప్రతి గ్రామం నుండి వేలాదిగా తరలివచ్చి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున, సీనియర్ నాయకులు వై టి ఆంజనేయులు పాల్గొన్నారు.

రొయ్యల రైతులకు రూ.1.50కే విద్యుత్ ఇవ్వాలి

- దక్షిణ కోస్తా జిల్లాల రొయ్యల రైతుల అసోసియేషన్ ఉమ్మడి సమావేశంలో రైతుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : రొయ్యల రైతులందరికీ సబ్సిడీతో ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా విద్యుత్తును యూనిట్‌కు రూ. 1.50 అందించాలని, రొయ్యల మేత ధరలను తగ్గిన సోయా ధరలకు అనుగుణంగా కిలోకు రూ. 15కు తగ్గించి కంపు భాగాల నుండి రొయ్యల రైతులకు ఉపశమనం కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని రొయ్యల రైతులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని ఒక ప్రైవేటు సమావేశం హాలులో మంగళవారం దక్షిణ కోస్తా జిల్లాలు తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణాజిల్లాల రొయ్యల రైతుల అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లా రొయ్యల రైతుల అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గినేని గోపీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భారత దేశ రొయ్యులపై వేసిన 50 శాతం తారీఫ్ రొయ్యల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుండి ఎలా బయటపడాలి, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఎలాంటి సహాయ సహకారాలు అందించాలి, ప్రభుత్వాలు తక్షణం తీసుకోవాల్సిన చర్యలు, దీర్ఘ కాలికంగా సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె శ్రీనాథ్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు, తిరుపతి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పి వెంకు రెడ్డి, నెల్లూరు జిల్లా అసోసియేషన్ నాయకులు కే కృష్ణారెడ్డి, ఆర్ రంగారెడ్డి, ప్రకాశం జిల్లా నాయకులు పమిడి సుబ్బా నాయుడు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాలు ఇవే : ఎక్కువగా వాడే సోయా ధరలు భారీగా తగ్గినందున మేత తయారీలో వాడే మినరల్స్, ఫిష్ దిగుమతి సుంకాన్ని కేంద్రం తగ్గించినందున మేత తయారీ కంపెనీలు రొయ్య మేతకు కిలోకు రూ. 15 తగ్గించాలని, రొయ్యల రైతులకు ఇచ్చిన హామీలకు ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా రొయ్యల రైతులందరికీ యూనిట్కు సబ్సిడీతో రూ. 1.50 విద్యుత్తు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెనామీ కి 100 కౌంటుకు రూ. 250, 30 కౌంటుకు రూ. 400, టైగర్ రొయ్యలకు 30 కౌంటుకు రూ. 470, లు తగ్గకుండా గిట్టుబాటు ధర ప్రకటించి ఎగుమతిదారులతో కొనుగోలు చేయించాలని, కొనుగోలు చేయని పక్షంలో తగ్గిన ధరలను బోనస్‌గా రైతులకు ప్రభుత్వం చెల్లించాలన్నారు. అమెరికా చైనా మార్కెట్లపై ఎగుమతుల కొరకు ఆధారపడకుండా ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, యూరప్ దేశాలకు ఎగుమతులపై దృష్టి సాధించాలని సమావేశంలో రొయ్యల రైతులు తీర్మానించారు.

నేషనల్ హైవే భారీ క్రేన్ నిత్యం ప్రమాదాలు

విశాలాంధ్ర - కంభం : అనంతపూర్-అమరావతి నేషనల్ హైవే పై ఓ భారీ క్రేన్ మరమ్మతులకు నోచుకోక కాంట్రాక్టులు అక్కడేవదిలేసి వెళ్లడంతో ఈ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. క్రేన్ నిలిపిన చోట రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి కావటంతో ఓవర్ బ్రిడ్జి నుంచి వేగంగా వచ్చేవాహనాలకు అటుగా వెళ్లాల్సి వస్తుందని ఆటో, మోటార్ సైకిల్‌లు ప్రమాదాలు గురి అవుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.

వ్యవసాయాన్ని పండుగ చేస్తాం

- 450 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ
- చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-గిద్దలూరు : ఇచ్చిన హామీలను నెరవేర్చి వ్యవసాయాన్ని పండుగ లా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని ఇది రైతు ప్రభుత్వం అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి నిధులు వేసిన సందర్భంగా 450 ట్రాక్టర్లతో గిద్దలూరు కొత్తపట్నం రెస్టారెంట్ నుండి కుమ్మరం కట్ట వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటు పడుతోందని, విత్తనం కొనుగోలు నుంచి పంట విక్రయం వరకు ప్రతి దశ లోనూ రైతులకు అండగా ఉంటున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, రైతులకు సబ్సిడీకి యంత్రాలు, యంత్ర పరికరాలు ఇస్తున్నామని, గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. కనీసం రైతులకు సరైన గోనె సంచులు ఇవ్వలేక చిల్లులు పడ్డ గోనె సంచులు ఇచ్చిన ఘనత జగన్ రెడ్డిదే అన్నారు. 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో పంట డబ్బులు జమ చేయబడ్డాయని, మామిడి, మిర్చి , పొగాకు రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం చూసిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నామని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ నాయకులు జేవీ నారాయణ, గిద్దలూరు, రైతు సంఘం నాయకులు, రైతు సోదరులు, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు: జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని తాళ్లూరు, తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 9820 మంది విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రల పంపిణీ లక్ష్యంగా వైద్యశాఖ ఆయా అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయుల సహకారంతో మాత్రలు పంపిణీ నిర్వహించారు. తాళ్లూరు పీహెచ్‌సీ పరిధిలో 4317 మంది విద్యార్థులకు మాత్రల పంపిణీ లక్ష్యంగా వైద్యాధికారి డాక్టర్ పి. ప్రవీణ్, డాక్టర్ సీ రాజేష్ యాదవ్‌లు, హెచ్ఎస్ రవి, సిబ్బంది పాల్గొని మాత్రలు పంపిణీ చేసారు. తూర్పుగంగవరం పీహెచ్‌సీ పరిధిలో పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీకాంత్‌లు పాల్గొని ఆయా పాఠశాలలో 5503 విద్యార్థులకు ఆల్ బెండా బెండా జోల్ మాత్రల పంపిణీ లక్ష్యం కాగా 5231 మందికి పంపిణీ చేసారు. గైర్హాజరు అయిన 272 మందికి 20వ తేదిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మాత్రలు అందజేస్తామని తెలిపారు. హెచ్ఈఓ చంద్ర శేఖర్, పీహెచ్ఎన్ రవణ, హెచ్ వీ సుశీల, హెచ్‌పి గోపి నాయక్, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి

జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : భూసార పరీక్ష ఫలితాలను బట్టి ఎరువులు వాడినట్లయితే సత్ఫలితాలను పొందవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఏ శైలజ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొనక నమిట్లలో మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి పీఎం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 కింద ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటలపై చేపట్టవలసిన యాజమాన్యం పద్ధతులపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వరి కంది మిరప పంటలలో విత్తన శుద్ధి మొదలుకొని పంట కోత వరకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు జీవన ఎరువుల వాటి యొక్క ప్రాముఖ్యతను గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ లు విక్రమ్ రవికాంత్ గ్రామ వ్యవసాయ సహాయకుడు నవీన్ రైతులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర- ఒంగోలు : ఒంగోలు పట్టణంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి హాస్టల్ గదిలో ఉరి వేసుకొని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉంటున్న హాస్టల్ గది నుండి దుర్వాసన రావడంతో గమనించిన విద్యార్థులు హాస్టల్ సిబ్బంది సమాచారం అందించారు. మృతిచెందిన విద్యార్థి నెల్లూరు జిల్లా కందుకూరు మండలం, అనంతసాగరం గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి భాస్కర్‌గా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఆర్మీ జవాన్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-గిద్దలూరు : భారతీయ జనతా పార్టీ జాతీయ,రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు భార తీయ జనతా పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జె వి నారాయణ ఆధ్వర్యం లో దేశ సేవ లో సంగి రెడ్డి శ్రీనివాస రెడ్డి కుమా రుడు సంజీవరెడ్డి ఆర్మీ జవాన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ విధి నిర్వహణలో మంచు గడ్డల మధ్య మిస్ అయ్యి 58 రోజుల తరువాత ఆయన ఆచూకీ లో వీరమరణం చెందారు. వారి గ్రామం గిద్దలూరు అసెంబ్లీ కెవిపల్లి గ్రామంలో వారి తల్లి తండ్రులను కలిసి సంజీవ రెడ్డి సమాధి వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు పట్టణ సీనియర్ నాయకులు మునగ నూరి రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు పోలీసుస్టేషన్‌లో మోటార్ సైకిల్స్ వేలంపాట

విశాలాంధ్ర-సింగరాయకొండ : శింగరాయకొండ కేంద్ర మండలమైన పోలీస్ స్టేషన్ లో నిర్వీర్య స్థితిలో ఉన్న 48 మోటార్ సైకిల్స్‌కు బుధవారం వేలంపాట నిర్వహిస్తూనట్లు సింగరాయకొండ యాస్సై బి మహేంద్ర వెల్లడించారు. ఈ వేలం పాట బుధవారం సాయంత్రం 4 గంటలకు సింగరాయకొండ మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, ఆశక్తి ఉన్న వారు సదరు వేలం పాటలో పాల్గొనవలసినదిగా ఆయన పేర్కొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

విశాలాంధ్ర - బాపట్ల: పేకాట స్థావరంపై బాపట్ల టౌన్ సీఐ రాం బాబు తన సిబ్బందితో మంగళవారం రాత్రి మెరుపు దాడి చేశాడు. పట్టణంలోని పటేల్ నగర్ రెండవ లైన్‌లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేశారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 పేకాట రాయుళ్ళను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.4300 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వీరిపై కేసు నమోదు చేశామన్నారు.చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : నులి పురుగుల సంక్రమణ వలన పిల్లల్లో రక్తహీనత, ఆకలి మందగించడం, కడుపు నొప్పి సమస్యలు వస్తాయని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నాగార్జున, డాక్టర్ గౌతమి అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని అడవులదీవి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అలాగే కొత్తపాలెంలోని బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేసి హ్యాండ్ వాష్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల కారణంగా పిల్లల్లో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. 2-19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కొరకు మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 54 ప్రైమరీ,5 హై స్కూల్స్,1 రెసిడెన్షియల్ స్కూల్,2 యూపీ స్కూల్స్,3 ప్రైవేట్ స్కూల్స్,43 అంగన్వాడీ కేంద్రాలోని మొత్తం 2850 మంది విద్యార్థులకు 90 శాతం మేర మాత్రలు మింగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంను సూపర్వైజర్లు మురళి, లక్ష్మీలు పర్యవేక్షించగా ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, ఆశాలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ఈ- పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని యర్రగొండపాలెం వ్యవసాయ శాఖ అధికారి కె. నీరజ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు మంగళవారం మండలంలోని కాశికొండ తాండ, మిల్లంపల్లి రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కె. నీరజ మాట్లాడుతూ గ్రామంలోని పంటల సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట వేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం గురించి వివరించారు. రైతులు ఈ పథకంలో తప్పనిసరిగా భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ పథకం చివరి తేదీ ఆగస్టు 15 అని వివరించారు. మండలంలో సుమారు 360 మంది రైతులు ఆధార్ అనుసంధానం కాకపోవడం వలన అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత పొందలేకపోయారు. వీరు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి గ్రీవెన్స్ పెట్టుకోవడం ద్వారా అన్నదాత సుఖీభవ పథకం లో అర్హులు అవుతారని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి ప్రతి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం ప్రతి పంట రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా గమనించడం జరిగింది. పొలం గట్ల మీద, పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్(ఏ.పీ.యస్ ఆర్.టీ.సి) ద్వారా ఫ్రీ బస్సు పాస్‌లు అందజేసి ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ ద్వారా ఇప్పటి వరకు 50 శాతం రాయితీతో బస్సు పాసులు ఇస్తున్నారని దీనిని 100 శాతం రాయితీకి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రెండు కాళ్ళు లేని వికలాంగులకు, రెండు కళ్ళు కనిపించని అంధులకు ఎస్కార్ట్ సహాయకునికి రాయితీ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ప్రజా జాత

విశాలాంధ్ర - చీరాల : సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా పట్టణంలో మంగళవారం ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టక నల్లధనం వెలికి తీసి దేశ ప్రజలకు పంచిపెడతనని, అధికారం చేపట్టాక ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సమూలంగా మార్పులు చేసి కార్మిక హక్కుల దోపిడీకి దారి తీసిందని, రైతులను ప్రజలను దోపిడీ చేసేందుకు సాగు చట్టాలను తెచ్చేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తుందన్నారు. సీపీఐ 28వ రాష్ట్ర మహా సభలలో సీపీఐ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి సమరశీల పోరాటాలకు సిద్ధమౌతమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన వాగ్దానాలు గాలికొదిలి రాష్ట్రంలో ల్యాండ్ మాఫియా, మద్యం, మాఫియాలు చెలరేగు తున్న ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరించటం దారుణమని వారు మండి పడ్డారు. కార్మికుల హక్కుల రక్షణ సమరశీల పోరాటాల ద్వారానే సాధ్యమని సీపీఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఒంగోలులో 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగే 28వ రాష్ట్ర మహాసభలకు కార్మికులు కర్షకులు,రైతులు విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ముందుగా ప్రజానాట్య మండలి కార్యకర్తలు పట్టణ ప్రజలను తమ పాటల ప్రదర్శనతో ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్,బాసి పైడయ్య,సీపీఐ పార్టీ నాయకులు,ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాంటీన్‌లో మాజీ సైనికుల కోసం సౌకర్యాలు పెంచాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గుంటూరు ఎన్‌సిసి క్యాంటీన్‌లో మాజీ సైనికుల కోసం సౌకర్యాలు పెంచాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఎన్‌సిసి గ్రూప్ కమాండెంట్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కల్నల్ దూబేని కోరారు. గుంటూరు ఎన్‌సిసి గ్రూప్ కమాండెంట్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కల్నల్ దూబే,బాపట్ల గుంటూరు పల్నాడు జిల్లాల మాజీ సైనిక సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సైనికులు,వీరనారీమణులు,మాజీ సైనికుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాంటీన్‌లో ఉద్యోగస్తులుగా మాజీ సైనికులను మాజీ సైనికుల వితంతువులను తీసుకోవాలన్నారు. తొలగించిన వీరనారీమణులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని,క్యాంటీన్‌లో నిత్యావసర వస్తువులు కొరత లేకుండా చూడాలని సీనియర్ మాజీ సైనికులను,మహిళలను గంటల తరబడి లైన్‌లలో నుంచో బెట్టకుండా సరైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్షులు,మూడు జిల్లాల అధ్యక్షులు వినిపించిన సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి,తన పరిధిలోని సమస్యలను వెంటనే నివృత్తి చేస్తానని మిగిలిన సమస్యలపై ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించుటకు ప్రయత్నిస్తానని తెలియజేయడం సంతోషదాయకం అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులుగా రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు,పల్నాడు జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య,గుంటూరు జిల్లా అధ్యక్షులు గోవిందరావు, తెనాలి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వీరబ్రహ్మం,బాపట్ల అసోసియేషన్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్ మాజీ సైనిక సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. మంగళవారం ఆళ్లవారిపాలెం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో వాటర్ బాల్స్‌ను విడిచిపెట్టారు. మురుగునీటి నిల్వలు లేకుండా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. ఎవరైనా జ్వర పీడితులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కేజీవి శ్రీనివాసన్,పంచాయతీ సర్పంచ్ కూరేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలం దరికీ తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రాలను ఇవ్వాలని వైద్యాధికారి కృష్ణ చైతన్య తెలిపారు. మండలంలోని 15 సచివాలయ పరిధిలో ఉన్న 5249 పిల్లలకు గాను వీరిలో 5107 మంది పిల్లలకు ఆల్బెండ జోల్ 400 ఎం జి మాత్రలను మింగించినట్లు వైద్య అధికారి తెలి పారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావు, విస్తరణ అధికారి సురేష్, గిరిజ సూపర్వైజర్లు శ్రీనివాస్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

అప్రజాస్వామిక జీవోలు దహనం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ విద్యాసంస్థలలోకి విద్యార్థి, ప్రజా సంఘాలు వెళ్లటానికి అనుమతులు లేకుండా ఆగస్టు ఒకటో తారీకు న ప్రభుత్వం విడుదల చేసిన జీవో ని వెంటనే రద్దు చేయాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఒంగోలులోని భాగ్యనగర్ కూడలిలో విద్యార్థు లతో కలిసి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను దగ్ధం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజశేఖర్ మాట్లాడుతూ70 సంవత్సరాల నుంచి ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణ కోసం, వాటి అభివృద్ధి కోసం విద్యార్థి సంఘాలు అనేక పోరాటాలు చేసి, అనేక విజయాలు సాధించిందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతుల కోసం పోరాడుతూ, విద్యార్థులలో ప్రశ్నించేతత్వాన్ని పెంపొందిస్తూ, వారిలో రాజ కీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా కృషి చేస్తున్న విద్యార్థి సంఘాలకు అనుమతులు నిరాకరిస్తూ జీవో విడుదల చేయడం దుర్మార్గమన్నారు. కేజీ నుండి పీజీ వరకు విద్యార్థి సమస్యలు పరిష్కారం చేయకుండా, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేయ కుండా, నారాయణ, చైతన్య, భాష్యం వంటి కార్పొరేట్ విద్యాసంస్థ లకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తూ, వారు విద్యార్థుల దగ్గర నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న విద్యార్థి సంఘాలు ప్రశ్నించకూడదన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసింది విద్యార్థి సంఘాలు కాదా అని ప్రశ్నించారు. కనక ప్రభుత్వం తక్షణమే విద్యార్థి సంఘాల నిషేధం కొరకు విడుదల చేసిన జీవో ని వెనక్కి తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర నాయకులు సిహెచ్. సిసింద్రీ బాబు, నాయకులు మోషే, విల్సన్, రాజు తదితరులు పాల్గొన్నారు.